بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ          نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ          وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

## Summary of Friday Sermon Huzur-e-Anwar 17.07.2015 (Telugu)

**రమజాన్ మనలను మన దుష్టత్వముల నుండి విముక్తులను చేయుచు, సత్కార్యములను పూర్తిగా సదుద్దేశముతో చేయు అనుగ్రహము కలిగించుచు మనలను వీడుటకు, మనము నిజమైన నిష్టాపరతను పాటించువారమగుటకు ప్రత్యేకముగా మనము దుఆ చేయవలెను. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును పూర్తి చేయువారమగుగాక!**

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 17.07.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తులను పఠించిరి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا نُودِيَ لِلصَّلَاةِ مِنْ يَوْمِ الْجُمُعَةِ فَاسْعَوْا إِلَى ذِكْرِ اللَّهِ وَذَرُوا الْبَيْعَ ذَلِكُمْ خَيْرٌ لَكُمْ إِنْ كُنْتُمْ تَعْلَمُونَ فَإِذَا قُضِيَتِ الصَّلَاةُ فَانْتَشِرُوا فِي الْأَرْضِ وَابْتَغُوا مِنْ فَضْلِ اللَّهِ وَاذْكُرُوا اللَّهَ كَثِيرًا لَعَلَّكُمْ تُفْلِحُونَ

రమజాన్ మాసము ముగింపునకు చేరుకుంటున్నది. బహుశా నేడు కొన్ని చోట్ల చివరి ఉపవాసము కావచ్చును. కొన్ని చోట్ల రేపు చివరి ఉపవాసము కావచ్చును. అల్లాహ్ తఆలా వ్యాఖ్యానుసారము గణించదగ కొన్ని రోజులు ఈ విధముగా గడిచిపోయినవి. మనలోని చాలా మంది ఈ శుభముతో శుభము పొందిరి. కొందరికి ఈ రోజులలో నూతన అనుభవములు ఎదురైనవి కావచ్చును. ఈ శుభములు, ఈ క్రొత్త ఆధ్యాత్మిక అనుభవములు మన జీవిత భాగములగుటకు దుఆ, ప్రయత్నము చేయవలెను. అల్లాహ్ తఆలా వైపు పడుచున్న మన ఆడుగులు ఇప్పుడిక్కడ ఆగకూడదు. సదా ముందుకు వెళ్లే అడుగులు కావలెను. ప్రతి అడుగు అనన్య అనుగ్రహములను పొందుటకు కారణము కావలెను. నేడు రమజాన్ చివరి జుమా (శుక్రవారము) కూడ. అల్లాహ్ తఆలా కృపానుసారము మనలోని అధికులు పూర్తి సన్నాహాలతో జుమా చదివేవారే. కాని రమజాన్ ఈ చివరి జుమాకు ఎంతో ప్రాధాన్యత నిచ్చేవారు, ఇచ్చుచున్న వారు కూడ యున్నారు కావచ్చును. అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచములో జమాఅతులు చాలా వ్యాపించినవి. వివిధ సామాజిక తరగతుల నుండి ప్రజలు అహ్మదియ్యత్‌లో ప్రవేశించుచున్నారు. వారిపై గత శిక్షణ ప్రభావము కూడ గలదు. సంవత్సరమంతా జుమాకు ఇంత ప్రాధాన్యతనివ్వక నేడు రమజాన్ ఈ చివరి జుమాకు అధిక ప్రాధాన్యతనిచ్చేవారు యున్నారు. ముస్లిములలో గల సాధారణ భావము ప్రకారము సాధారణ ముస్లిములలో గత సంవత్సర దుష్టత్వములు, బలహీనతల నుండి విముక్తి కల్పించే వీడ్కోలు జుమా పేరున ఖ్యాతి గడించిన ఈ జుమాలో పాల్గొనడంతో సంవత్సరం మొత్తం ప్రార్థనల హక్కు బహుశా ఈ జుమాలో పాల్గొనడంతో చెల్లించబడునని భావింతురు. ఇటువంటి వారు కొందరే యున్నను ఈ జుమాలో పాల్గొనడంతో జీవిత ఉద్దేశము పూర్తి కాదని వారికి గుర్తు చేయదలచితిని. కేవలం రమజాన్ చివరి జుమా చదవడంతో విముక్తికి కారణము కాదని అల్లాహ్ తఆలా శాసనము, ఆంహజ్రత్ సల్లల్లాహు

అలైహి వసల్లం ఉపదేశములతో నిరూపితము కాలేదు. మానవుడు మోక్షము పొందగోరినచో ఇందులో మాత్రమే పాల్గొనినచో ఇహ, పరలోకము చక్కబడునని ఎక్కడా రుజువు కాలేదు. వీడ్కోలు జుమా భావన అహ్మదియేతరులలో యున్నచో యుండవచ్చును, కాని అహ్మదియ్య జమాఅత్‌లో అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధనానుసారము వీడ్కోలు జుమా గురించి ఎలాంటి భావన లేదని, యుండకూడదని మన నవయువకులు, మనలోని జుమా సలుపుటలో అలసత్వము వహించువారు గుర్తుంచుకోవలెను. కాని జుమాలలో పాల్గొనక పోవడంతో నాతో జరుగుచున్న లోపములను దూరము చేసుకుందును, ఇక ముందు జుమాలలో ప్రత్యేక శ్రద్ధతో పాల్గొంటానని నేడు నేను ప్రతిజ్ఞ చేయుచున్నానని నేడు జుమాలో పాల్గొను వ్యక్తి ఆలోచించినచో నిశ్చయముగా ఈ జుమా ప్రత్యేకమైనదే. ఈ పవిత్ర మార్పు వలన, అల్లాహ్ తఆలా ఆదేశములకు ప్రాధాన్యతనిత్తును, వాటిపై స్థిరముగా యుందునని ఈ పవిత్ర మార్పు ఆలోచన ఏర్పడిన రోజు, క్షణము అతని కొరకు లైలతుల్ ఖద్ర్ అగును. ఒక అంధకారమైన రాత్రి తర్వాత అతనిలో ఆధ్యాత్మిక కాంతి సామాగ్రి ఏర్పడును. నేను గత ఖుత్బాలో కూడ చెప్పినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అతడు తనలో పవిత్ర మార్పు కలిగించుకొనుచు, అల్లాహ్ తాలా వైపు మోకరిల్లుచు, అతని ఆదేశములను పాటించు ప్రతిజ్ఞ చేయుచు దానిపై స్థిరముగా యున్నచో మానవుడు పవిత్రమగు ఘడియ కూడ అతని కొరకు లైలతుల్ ఖద్ర్ అగును. జుమా ప్రాధాన్యత గురించి అల్లాహ్ తాలా మనకేమి బోధించినాడు. నేను పఠించిన సూక్తులలో అల్లాహ్ తాలా ఇట్లు నుడివెను.

ఓ విశ్వాసులారా! శుక్రవారపు ఒక భాగములో ప్రార్థన (నమాజ్) కొరకు పిలువబడినప్పుడు అల్లాహ్ తఆలా స్తోత్రము వైపు వ్యాపారమును విడిచి శీఘ్రగతిలో పొమ్ము. మీకు తెలిసియున్నచో మీ కొరకిది ఉత్తమమైనది.

రెండవ సూక్తిలో ఇట్లనెను. కనుక ప్రార్థనానంతరము భూమిలో వ్యాపించుము. అల్లాహ్ అనుగ్రహములో నుండి కొంత దానిని వెతుకుము. మీరు విజయులగుటకు అల్లాహ్‌ను తరచుగా స్తుతించుము.

మొత్తం ప్రాపంచిక సమస్యలను విడిచిపెట్టి అల్లాహ్ తఆలా నిష్టాపరతను హృదయములో ఏర్పచుకొని జుమా వైపు రావలెనని అల్లాహ్ తఆలా సూచించినట్లు స్పష్టమయ్యెను. ఈ సూక్తులలో అల్లాహ్ తఆలా రమజాన్ జుమాల లేదా రమజాన్ చివరి జుమాలో పాల్గొనవలెనని ఆదేశించలేదు. దేనిని ప్రత్యేకించక జుమా నమాజ్ ప్రత్యేకత గురించి సూచించెను. జుమాలో ఆలస్యముగా వచ్చేవారు కూడ ఆలోచించవలెను. తమ పనులను సర్దుకోదలచినచో ముందే సర్దుకోవలెను.

రమజాన్ చివరి జుమా ప్రత్యేకమైనదని పవిత్ర ఖుర్ఆన్‌లో ఎక్కడా అల్లాహ్ తఆలా గాని, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాని ఎక్కడా ఉపదేశించక అన్ని జుమాలను ప్రత్యేకమైనవిగా బోధించిరి. ఒక హదీసులో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. జుమా రోజును అల్లాహ్ తఆలా మీ కొరకు పండుగగా నిర్ణయించెను. కనుక ఈ రోజు ప్రత్యేక సన్నాహాలతో స్నానమాచరించి సిద్ధము కాగలరు. ఇది ప్రతి జుమా ప్రాధాన్యత. మనము అన్ని పనులను విడిచి, అన్ని పనులను, వ్యాపారములతో కొంత సమయము తీసుకొని ప్రతి జుమా కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేయవలెను. నమాజ్ సలుపుటకు మస్జిద్‌నకు రావలెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏ విధముగా స్పష్టముగా దీని ప్రాధాన్యతను వివరించిరో హదీసుల ద్వారా స్పష్టమగును. ఒక విశ్వాసి విశ్వాస ప్రమాణమును పెంచుకొనుటకు ప్రతి జుమాను సలుపుట విశ్వాసికి అనివార్యము. ఇంతే కాక దీని మంచి, చెడు కోణములను తెలిపిరి. ఉద్దేశపూర్వకముగా జుమాను వీడు వాని సత్కార్యములను అవలంభించు హృదయ ద్వారము మూసుకుపోవునని చెప్పిరి. చాలా భయపడాల్సిన సమయము. అలసత్వము వహించువారు ఆత్మపరిశీలన చేసుకోవలెను. ఏదేని కారణము లేని అలసత్వములను వీడవలెను.

సరియైన కారణమున్నచో సరే. కాని సరియైన కారణము లేనిచో అల్లాహ్ తఆలా శిక్షించును. సరియైన కారణము లేనిదే జుమాను వీడుట నిషేధము. ఆ సరియైన కారణములను కూడ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివరించిరి. ఎవరెవరికి సరియైన కారణములు గలవు. కేవలము నాలుగు మినహాయింపులు తప్ప ప్రతి విశ్వాసి జుమా సలుపుట తప్పనిసరి. మినహాయింపు ఇవ్వబడిన ఆ నలుగురు వ్యక్తులు ఎవరు. బానిస, స్త్రీ, బాలుడు, రోగి. విధిలేని వారికి, సరియైన కారణములు గల వారికి మినహాయింపు ఇచ్చిన ఇస్లాం అందమైన బోధన ఇది. ప్రతి స్త్రీ, బాలుడు, రోగి తన యజమాని కఠినత్వము వలన విధిలేని వారు జుమాలో రానందున వారి హృదయము నల్లబడదు.

ఈ విషయమును మనము గుర్తుంచుకొని జుమాకు ప్రాధాన్యత నివ్వవలెను. కొన్ని కఠిన స్థితులు యున్నచో, పరిస్థితులు మంచిగా లేనిచో అల్లాహ్ తఆలా సౌకర్యములను కలిగించాలని దుఆ కూడ చేయవలెను. హృదయపూర్వకముగా చేసిన దుఆలను అల్లాహ్ తఆలా ఆమోదించుచు ఏర్పాట్లు కూడ చేయును, సౌకర్యములను కూడ కలిగించును.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ నాలుగు మినహాయింపులను వివరించిరి. వీరు తప్ప మిగతా ప్రతి ఒక్కరు జుమా ప్రార్థనలో పాల్గొనుట తప్పనిసరి. జుమా రోజు ప్రత్యేక ఏర్పాట్లు చేయుట అనివార్యము.

మానవుడు పెద్ద పెద్ద పాపములు చేయనంత వరకు ఐదు నమాజులు, జుమా వచ్చే జుమా వరకు, రమజాన్ వచ్చే రమజాన్ వరకు, వీటి మధ్య జరిగే పాపములను అంతమొందించును. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఐదు నమాజులను ప్రస్తావించి, ఈ ఐదు నమాజులు కూడ మీకు తప్పనిసరి అని సూచించిరి. వీటిని అల్లాహ్ తఆలా తెలిపిన పూర్తి నియమములతో సలుపుట మీ కర్తవ్యము. జుమాలో పాల్గొనిన శుభములతో, ఇమామ్ ఖుత్బాతో మీలో కలిగిన సత్కార్య ఆలోచనను వచ్చే జుమా వరకు కొనసాగించుట, వాటిని పాటించుటకు కృషి చేయవలెనని కూడ సూచించిరి. ఇలా జరిగినచో ఒక జుమా నుండి మరో జుమా వరకు దుష్కార్యముల నుండి విముక్తి కలిగించును. మీ పాపముల క్షమాపణకు కారణములను ఏర్పాటు చేయును. ఇక్కడ కూడ ఒక్క జుమా నుండి రెండవ జుమా అని చెప్పి ప్రతి జుమా అనివార్యత, ప్రాధాన్యతను వారు సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిరి.

ఇంకా రమజాన్ ప్రాముఖ్యతను తెలుపుచు సత్కార్యముపై నిలుచుట, వరుసగా నిలిచినప్పుడే మానవున్ని పాపముల నుండి రక్షించునని సూచించిరి. నమాజుల హక్కు చెల్లించుట కూడ అనివార్యము. జుమాలను క్రమం తప్పకుండా చదువుట కూడ అనివార్యము. రమజాన్ నుండి ఈ నియమములతో ప్రయోజనము పొందుట పాపముల నుండి దూరము చేయును. రమజాన్ ఉపవాసముల కొరకు అల్లాహ్ తఆలా సూచించిన నియమములు పాటించినచో సత్కార్యములలో ముందుకు తీసుకెళ్లును. నిజమైన నిష్టాపరతపై నడవదలచినచో వీటిని మనము పాటించుట తప్పనిసరి. అల్లాహ్ తఆలా సామీప్యము పొందదలచినచో వీటికి కట్టుబడి యుండవలెను. పాపములను క్షమింపగోరదలచినచో అల్లహ్ తఆలా మనకు సూచించిన మార్గమును అవలంభించవలెను. వీటి కొరకు అల్లాహ్ తఆలా మనకు దైనందిన, వార, వార్షిక ప్రణాళిక కూడ అందించెను. అది మానవుని ఆధ్యాత్మిక సవరణకు తప్పనిసరి. ఈ దశలను దాటి వెళ్లిన వారికి అల్లాహ్ తఆలా క్షమాపణ లభించును. ఈ విషయములతో జుమా ప్రాముఖ్యత ఏమిటో ? మరింత స్పష్టమైనది. ఒక సంవత్సరం తార్వత ఆధ్యాత్మిక మేలు కొరకు అల్లాహ్ తఆలా రమజాన్ మాసమును పెట్టెను. సంవత్సరం తర్వాత జుమా చదవగలరని అల్లాహ్ తాలా వీడ్కోలు జుమాను పెట్టలేదు. జుమా నమాజ్ శుభమును పొందుటకు ఏడు రోజుల తర్వాత వచ్చే జుమా ముఖ్యమైనది, క్షమాపణకు కారణమైనదని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిరి. మనము భయపడుచు ఈ రోజులను గడిపినామని, అల్లాహ్ తఆలాను అసంతృప్తికి గురి చేసే ఏ కార్యము చేయలేదని, ఉద్దేశ పూర్వకముగా అల్లాహ్ తఆలాను కోపమునకు గురి చేసే ఏ పని చేయలేదని ప్రతి వచ్చే జుమా మన పట్ల

సాక్ష్యము ఇవ్వవలెను. అలాంటప్పుడు అల్లాహ్ తఆలా చిన్న చిన్న లోపములను, తప్పులను, పొరపాట్లను అల్లాహ్ తఆలా క్షమించును. సాధారణముగా భయపడుచు ఈ రోజులను గడుపుటకు ప్రయత్నించినానని అల్లాహ్ తఆలా ఆస్థానములో ప్రతి జుమా సాక్ష్యమివ్వవలెను. దైవభీతితో సలిపినచో ప్రతి రోజు నమాజులు మన పక్షమున సాక్ష్యమిచ్చును. రమజాన్ స్థితి ఇటులనే యుండును. కఫ్ఫారహ్ ఈ ప్రార్థన సాక్ష్యములు మన పక్షమున మారి మన క్షమాపణకు కారణము కావలెను.

జుమా ప్రాముఖ్యత, అందము గురించి మరల ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చోట ఇట్లనిరి. రోజులలో ఉత్తమ రోజు జుమా, ఆ రోజు నాపై అధికముగా దురూద్ పంపగలరు. ఎందుకనగా ఆ రోజు మీ దురూద్ నా ముందు ప్రవేశపెట్టబడును.

ఇదొక కొనసాగు శుభము అనగా జుమా. వీడ్కోలు జుమా రోజున ప్రవేశపెట్టబడునని ఎక్కడ లేదు. ప్రతి జుమా ప్రవేశపెట్టబడును. ఈ శుభము నుండి శుభము పొంది, దురూద్ పంపువారిలో చేరి, అల్లాహ్ తఆలా శుభములకు వారసలగు అదృష్టవంతులు.

నేటి దినమును మనము ముఖ్యమైనదిగా చేయదలచినచో ఈ విధముగా కృషి చేయవలెను. అనగా నేడు లేదా రేపు ఒక సంవత్సరం కొరకు రమజాన్ ప్రార్థనల నుండి దూరమగుచున్నాము, కాని జుమా ప్రార్థన నుండి ఒక సంవత్సరం కొరకు దూరము కావడం లేదు. నేటి జుమా ఏ విధముగా ముఖ్యమో వచ్చే జుమా కూడ అలాగే ముఖ్యము. గతములో మాలో నున్న బలహీనతలను, లోపములను ఇక ముందు దూరము చేయు ప్రతిజ్ఞ చేయుచున్నాము. ఈ ఆలోచన కలిగియున్నచో మనము జుమాకు వీడ్కోలు చెప్పడం కాక, మన దుష్కార్యములు, మన బలహీనతలు, మన పొరపాట్లు, మన అలసత్వములకు వీడ్కోలు పలుకుచు, వాటి నుండి దూరముండుటకు అల్లాహ్ ఆశ్రమములో వచ్చుటకు ప్రయత్నించు వారమగుదుము. రమజాన్‌లో ఏ ఏ సత్కార్యములు చేయు అనుగ్రహము మనకు లభించినదో వాటిని అధికము చేయకున్నను కనీసం వాటిని వచ్చే రమజాన్ వరకు కొనసాగించుచు రమజాన్‌కు స్వాగతం పలుకటయే రమజాన్ శుభముల నుండి ప్రయోజనము పొందుట.

మనము జుమాకు వీడ్కోలు పలికినామను ఆలోచన కలిగియుండకూడదు, మనము రమజాన్‌కు వీడ్కోలు పలికినామను ఆలోచన కలిగియుండకూడదు లేదా రమజాన్‌లో మనము ఆనందపడిన మన ప్రార్థనలకు వీడ్కోలు పలికినామను ఆలోచన కలిగియుండకూడదు.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారము దుఆ ఆమోదించు ఒక ఘడియ జుమా రోజు వచ్చును. గతములో కూడ నేను దీని గురించి చెప్పినాను. రమజాన్ మనలను మన దుష్టత్వముల నుండి విముక్తులను చేయుచు, సత్కార్యములను పూర్తిగా సదుద్దేశముతో చేయు అనుగ్రహము కలిగించుచు మనలను వీడుటకు, మనము నిజమైన నిష్టాపరతను పాటించువారమగుటకు ప్రత్యేకముగా మనము దుఆ చేయవలెను. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును పూర్తి చేయువారమగుగాక! ఇస్లామీయ బోధనలను మన జీవిత భాగములుగా చేయుచు, దాని అందమైన బోధనను ప్రపంచానికి తెలుపలెను. దాసున్ని దేవునితో కలిపే ధర్మమిదే, పరస్పరము హక్కులు చెల్లించాలని ఉత్తమ రీతిలో మార్గదర్శనము చేయు, సూచించు ధర్మమిదే.

అల్లాహ్ తఆలా మనకీ అనుగ్రహము ప్రసాదించుగాక! కష్టములలో నలిగిపోతున్న అహ్మదీయులను ఆయా కష్టముల నుండి దూరము చేయాలని, ఏదేని రకముగా ఇబ్బందులలో యున్న వారి ఇబ్బందులు అంతము కావాలని కూడ దుఆ చేయుము. వర్తమాన ఇమామ్‌ను విశ్వసించి ముస్లిం సమాజము దుఃఖములు, కష్టముల నుండి బయటికి రావాలని కూడ దుఆ చేయుము. ఒకరు మరొకరిపై దౌర్జన్యము చేయుచున్న వారిని కూడ ఆయా దౌర్జన్యము నుండి వారి హస్తములను అల్లాహ్ తఆలా నిరోధించుగాక! ఇస్లాం తన నిజమైన గొప్పదనముతో ప్రతి ముస్లిం దేశము నుండి ప్రపంచముపై ప్రత్యక్షము అగుగాక! (ఆమీన్) ✡✡✡